# కమిటీలు

## ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌ల బలోపేతానికి కమిటీ ఏర్పాటు

నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి), నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్–ఎస్)లను బలోపేతం చేసేందుకు తగు సలహాలు ఇచ్చేలా శ్రీ అనిల్ స్వరూప్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

- ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌ల విస్తరణ, శిక్షణా సౌకర్యాల బలోపేతం, వనరుల క్రమబద్ధీకరణ, మానవ వనరుల కొరతను తగ్గించడం వంటి అంశాలను ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది.
- యువతను సాధికారత వైపు తీర్చిదిద్దేందుకు ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌ల మధ్య సామర్థ్యాలను నిర్మించేందుకు గల అంశాలను కూడా ఈ బిల్లు సూచిస్తుంది.

**నేషనల్ సర్వీస్ స్కీం: (ఎన్ఎస్ఎస్):**

- ఇది కేంద్ర ప్రాయోజిత పథకం. స్వచ్ఛంద సామూహిక సేవ ద్వారా యువ విద్యార్థుల వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయాలనే ప్రాథమిక లక్ష్యంతో 1969 సంవత్సరంలో దీనిని ప్రవేశపెట్టారు.
- మహాత్మాగాంధీ సిద్ధాంత స్ఫూర్తితో 'ఎన్ఎస్ఎస్'ను సిద్ధాంతీకరించారు.
- ఎన్ఎస్ఎస్ మోటో – 'నాట్ మి బట్ యూ'
- ఎన్ఎస్ఎస్‌ను సీనియర్ సెకండరీ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అమలు చేస్తారు.
- ప్రోగ్రాం ఆఫీసర్ (పీఓ)గా ఒక ఉపాధ్యాయుడిని నియమించి, ఆయన నేతృత్వంలో సాధారణంగా 100 మంది విద్యార్థులతో కనీసం ఒక ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను ఏర్పాటు చేయటం ద్వారా ఈ పథకం పరిధిలోకి వస్తారు.

**నేషనల్ క్యాడెట్ కార్ప్స్:**

- ఇది యువత అభివృద్ధి కార్యక్రమం. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యాక్ట్ XXXI-1948 కింద ఇది ఉనికిలోకి వచ్చింది.
- ఇది త్రివిధ సేవల సంస్థ. దీనిలో ఆర్మీ (సైన్యం), నేవీ (నౌకా), ఎయిర్ ఫోర్స్ (వైమానిక దళం) ఉంటాయి.

**Key Words:**

Committee on NSS, NCC - NSS, NCC features - in telugu

# పర్యావరణం

## పర్యావరణ మార్పులను గుర్తించేందుకు ఐక్యరాజ్యసమితితో జతకట్టిన గూగుల్

అధునాతన ఆన్‌లైన్ సాధనాలను ఉపయోగించడం ద్వారా ప్రపంచ జీవావరణ వ్యవస్థ మానవ కార్యకలాపాల ప్రభావాలను పర్యవేక్షించేందుకు యుఎన్ఈపి గూగుల్ సంయుక్త భాగస్వామ్యం చేపట్టాయి.

- వినియోగదారుల హితమైన గూగుల్‌తో ప్రత్యేక పర్యావరణ సంబంధిత అభివృద్ధి లక్ష్యాలను గుర్తించేందుకు ప్రజలు, ఎన్జీవోలు, ప్రభుత్వాలకు ఒక వేదికను అభివృద్ధి చేయడం ఈ భాగస్వామ్య లక్ష్యం.

**ప్రారంభంలో చేపట్టే కార్యక్రమాలు:**

- పర్వతాలు, అడవులు, చిత్తడి నేలలు, నదులు, సరస్సులు వంటి మంచినీటి జీవావరణ వ్యవస్థలపై తొలుత దృష్టి సారిస్తుంది.
- ఈ ప్రాంతాలు మొత్తం ప్రపంచ నీటిలో 0.01 శాతం కలిగి ఉండి మొత్తం ప్రపంచ జీవజాలానికి 10 శాతం ఆవాసం కల్పిస్తున్నాయి. అంతేగాక మంచినీటి జీవవైవిధ్యత నష్టాన్ని సూచిస్తున్నాయి.
- క్లౌడ్ కంప్యూటింగ్ సాంకేతికతను వినియోగించడం ద్వారా నీటి సంబంధిత జీవావరణ వ్యవస్థలపై భౌగోళిక ప్రాదేశిక చిత్రపటాలను, సమాచారాన్ని గూగుల్ అందిస్తుంది.
- జలావరణ వ్యవస్థలలో వస్తున్న మార్పుల అంచనాకు ఉపగ్రహ చిత్రాలు, గణాంకాలు ఏర్పాటు చేయబడతాయి.

**యుఎన్ఇపి:**

- యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (యుఎన్ఇపి) అనేది ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ.
- ఇది ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమాలను సమన్వయపరుస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పర్యావరణ విధానాలు, కార్యక్రమాలు అమలు చేయడంలో తగిన సహాయం అందిస్తుంది.
- 1972 జూన్‌లోని మానవ పర్యావరణంపై ఐరాస సదస్సు (స్టాక్‌హోం కాన్ఫరెన్స్) ఫలితంగా మారిస్ స్ట్రాంగ్ (తొలి డైరెక్టర్) దీనిని ఏర్పాటు చేశారు.
- దీని ప్రధాన కార్యాలయం కెన్యాలోని నైరోబికి పొరుగున గల 'గిగిరి' ప్రాంతంలో ఉంది.
- వరల్డ్ మెటియోరాలాజికల్ ఆర్గనైజేషన్, యుఎన్ఈపి కలిసి 1988లో ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లయిమేట్ ఛేంజ్ (ఐపిసిసి)ని ఏర్పాటు చేశాయి.
- గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ (జిఇఎఫ్), మల్టీలేటరల్ ఫండ్ ఫర్ ది ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది మాంట్రియల్ ప్రోటోకాల్‌ల కోసం అమలు ఏజెన్సీలలో ఒకటిగా యుఎన్ఇపి పనిచేస్తోంది.
- ఇది యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ గ్రూప్‌లోను సభ్యత్వం కలిగి ఉంది.

**Key Words:**

Google and UN Setup partnership to work on Environmental changes - In telugu

# డిఫెన్స్ & సెక్యూరిటీ

## విమానాశ్రయాల వద్ద డ్రోన్ల తటస్థీకరణ వ్యూహం

దేశంలో మానవరహిత ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించేలా, విమానాశ్రయాల వద్ద డ్రోన్లను తటస్థీకరించే వ్యూహాన్ని విమానయాన భద్రతా విభాగం 'బిసిఎఎస్' రూపొందించింది.

- ఏరోడ్రోముల వద్ద డ్రోన్లు పనిచేయటం గూర్చి ఈ వ్యూహం పేర్కొంటుంది.

**ప్రతిపాదన:**

- 'హార్డ్‌కిల్' అప్రోచ్‌కు బదులుగా 'సాఫ్ట్ కిల్' అప్రోచ్‌ను ప్రతిపాదించింది. పేలుడు పదార్థాలతో లేదా జీవరసాయనాలతో డ్రోన్లను నాశనం చేయడం వలన వాటిని నిర్వహిస్తున్న వారిని కనుగొనటం కష్టమౌతుంది. అందువలన వాటిని నాశనం చేయడం కాకుండా దారిమళ్ళీయడం అనే 'సాఫ్ట్‌కిల్'ను అనుసరించాలని సూచించింది.

**నేపథ్యం:**

- 2017 నవంబర్‌లో మానవరహిత ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థ కోసం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది.
- అంతర్జాతీయ సరిహద్దుల నుండి 50 కి.మీ., విమానాశ్రయాల నుండి 5 కి.మీ.లోపు డ్రోన్ల వినియోగాన్ని నిషేధించాలని ముసాయిదా ప్రతిపాదించింది.

**బిసిఎఎస్ (బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ):**

- ఇది పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు అనుబంధ విభాగం.
- భారతదేశంలో పౌరవిమానయాన భద్రతకు నియంత్రణా ప్రాధికార సంస్థగా పనిచేస్తుంది.
- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి దీనికి కమిషనర్ ఆఫ్ సెక్యూరిటీ (సివిల్ ఏవియేషన్)గా దీనికి నియమించబడతారు.

**Key Words:**

BCAS has finalised a strategy to neutralise drones near airports - in Telugu.

# సామాజికాంశాలు

## బాల్యవివాహాలను చెల్లుబాటు కానివిగా చేయాలని మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రతిపాదన

కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బాల్య వివాహాలను చెల్లుబాటు కానివిగా చేయాలని ప్రతిపాదించింది.

- బాల్య వివాహాల నిషేధ చట్టంలోని సెక్షన్ 3 ను సవరించాలని మంత్రిత్వశాఖ కోరింది. ఇది సంబంధిత వ్యక్తుల ఐచ్ఛికం మేరకే బాల్య వివాహం చెల్లదనిగా పేర్కొంటుంది.

**ప్రస్తుత స్థితి:**

- ప్రస్తుతం భారతదేశంలో బాల్య వివాహాలు చెల్లుబాటు అయ్యేవే కానీ, వివాహం అయిన రెండు సంవత్సరాలలో బాలలు వయోజనులు అయిన సందర్భాలలో జిల్లా కోర్టులో భాగస్వాములు ఫిర్యాదు చేసినా, మైనర్లు అయిన సందర్భాలలో సంరక్షకుడు ఫిర్యాదు చేసినా ఆ వివాహాలు కొట్టివేయబడతాయి.
- 2017 అక్టోబర్‌లో మైనర్ అయిన భార్యపై లైంగిక చర్యకు పాల్పడటం రేప్ (మానభంగం)తో సమానమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

**నేపథ్యం:**

- భారతదేశంలో చట్టబద్ధ వివాహ వయస్సు మహిళలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు.
- 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.3 కోట్ల మంది బాల్య వయస్సు గల వధువులు ఉన్నారు.
- 26.8 శాతం మంది మహిళలు పద్దెనిమిదో ఏటలోకి అడుగుపెట్టేలోపే వారికి వివాహం అయిపోతున్నట్లు నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) 2015-16 తెలిపింది.
- ఎన్ఎఫ్‌హెచ్ఎస్ 2015-16 సర్వే నాటికే 15-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 8 శాతం మంది బాలికలు తల్లులు అవటమో, గర్భం దాల్చడమో జరుగుతున్నట్లు తేలింది.

**ఇతరాంశాలు:**

- పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్రంలో బాలికల విద్యకు హామీనిస్తూ బాల్య వివాహాల పోరాదేందుకు చేపట్టిన కార్యక్రమాలకు యూఎన్ పబ్లిక్ సర్వీస్ అవార్డును 2017 జూన్‌లో గెలుపొందింది.
- రాష్ట్రంలో అధిక బాల్య వివాహాల రేటును తగ్గించేందుకు అల్ప మహిళా అక్షరాస్యతను పరిష్కరించేందుకు చేపట్టిన 'కన్యశ్రీ ప్రకల్ప' కార్యక్రమానికి ఈ అవార్డు దక్కింది.

**Key Words:**

Child marriages should be invalid - amend to section 3 of prohibition of child marriages get - in telugu

# పాలిటీ & గవర్నెన్స్

## ఆర్టికల్ 161 - ఖైదీలకు ప్రత్యేక ఉపశమనం

మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖైదీలకు స్పెషల్ రిమిషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.

- అర్హులైన ఖైదీలకు ఈ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్రాలకు కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచించింది.

**ప్రక్రియ:**

- రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనా విభాగాలు సంబంధిత కేసుల పరిశీలనకు కమిటీని ఏర్పాటు చేస్తాయి.
- రాజ్యాంగంలోని 161 ఆర్టికల్ కింద గవర్నర్ పరిశీలన ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఇచ్చిన సూచనలను సిఫార్సులను గవర్నర్ ముందుంచుతుంది.
- ఆమోదం తరవాత ఖైదీలు విడుదలవుతారు.

**ఆర్టికల్ 161:**

- ఆర్టికల్ 161 కింది పార్డన్ (క్షమాభిక్ష) మొదలైన వాటిని మంజూరు చేయడానికి, కొన్ని సందర్భాల్లో సస్పెండ్ చేయడం, రద్దు చేయడం, పరిమితం చేయడం వంటి అధికారాలను గవర్నర్‌కు కల్పిస్తుంది.

- రాజ్యాంగంలోని 161 ప్రకరణ ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కు కూడా క్షమాభిక్ష అధికారాలు ఉంటాయి. గవర్నర్ కూడా రాష్ట్ర చట్టాలకు వ్యతిరేకంగా గల నేరాలలో శిక్ష విధించబడిన ముద్దాయిలకు క్షమాభిక్ష (పార్డన్), మార్పు (కమ్యూటేషన్), మినహాయింపు (రెమిషన్), విరామము (రిస్పైట్), నిలుపుదల (రివైవ్) ప్రసాదించవచ్చును.

**రాష్ట్రపతి, గవర్నర్ క్షామాభిక్ష అధికారాల వ్యత్యాసం:**

- రాష్ట్రపతి మార్షల్ కోర్టు విధించిన శిక్షలను సైతం క్షామాభిక్ష ప్రసాదిస్తాడు. గవర్నర్‌కు ఆ అధికారం లేదు.
- మరణశిక్ష విధించిన ముద్దాయిలకు రాష్ట్రపతి క్షమాభిక్ష ప్రసాదించవచ్చు. కానీ గవర్నర్‌కు ఆ అధికారం లేదు. ఒకవేళ రాష్ట్ర చట్టం మరణశిక్ష పేర్కొన్నప్పుడు కూడా క్షమాభిక్ష ప్రకటించే అధికారం కేవలం రాష్ట్రపతికే ఉంటుంది.
- అయితే గవర్నర్ మరణశిక్ష విషయంలో నిలుపుదల, మార్పు, మినహాయింపు ప్రసాదించవచ్చు.
- అంటే మరణశిక్ష విధించబడిన సందర్భంలో రాష్ట్రపతికి, గవర్నర్‌కి నిలుపుదల, మార్పు, మినహాయింపు అధికారాలుంటాయి.

**Key Words:**
Article 161 of Constitution - In telugu

## ఉచిత నిర్బంధ విద్యాహక్కు (రెండో సవరణ) బిల్లు 2017కు లోక్‌సభ ఆమోదం

పాఠశాలల్లో 'నో డిటెన్షన్ విధానాన్ని' తీసివేసేందుకు ఉద్దేశించిన ఉచిత నిర్బంధ విద్యాహక్కు (రెండో సవరణ) బిల్లు 2017కు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

**బిల్లు ముఖ్యాంశాలు:**

- ఈ బిల్లు విద్యాహక్కు చట్టం 2009ని సవరించనుంది. ఈ చట్టంలో 'నో డిటెన్షన్ పాలసీ'కి సంబంధించి నిబంధన ఉంది. దీని ప్రకారం 1 నుండి 8వ తరగతి పూర్తయ్యే వరకు వారిని ఎటువంటి పరిస్థితుల్లోను కింది తరగతుల్లో కూర్చోబెట్టకూడదు.
- 5వ తరగతి, 8వ తరగతి లేదా ఈ రెండు తరగతుల్లో విద్యార్థులను తిరిగి వెనక్కి రప్పించి కూర్చోబెట్టే అధికారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ బిల్లు కల్పించింది.
- ఈ బిల్లు 5వ తరగతి, 8వ తరగతి విద్యా సంవత్సరం ముగింపులో పరీక్షలను నిర్వహించాలనే అంశాన్ని తప్పనిసరి చేసింది.
- 5 లేదా 8 తరగతుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మరో అవకాశంగా రీ-ఎగ్జామినేషన్‌కు అవకాశమిస్తారు. ఇందులోనూ విఫలమైతే వారిని అవే తరగతుల్లో మరో ఏడాదిపాటు కూర్చుండబెడతారు.

# <u>ముఖ్యమైన తేదీలు</u>

## నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం

2018 జులై 18న నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించారు.

- నెల్సన్ మండేలా జన్మించి 2018 నాటికి 100 ఏళ్ళు పూర్తయ్యాయి.

**నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం:**

- దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు, జాతివివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అయిన నెల్సన్ మండేలా గౌరవార్థం ప్రతీఏటా జులై 18న నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటారు.
- 2009 ఏప్రిల్‌లో నెల్సన్ మండేలా ఫౌండేషన్ - 46664 - ప్రతిపాదనకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు.
- 2009 ఏప్రిల్ 18న నెల్సన్ మండేలా 91వ జన్మదినం సందర్భంగా తొలి మండేలా డే ను నిర్వహించారు.